# లోక విద్య ప్రపంచం

మాసపత్రిక

బులెటిన్ మార్చి 2012 సంపాదకుడు & ప్రచురణ కర్త : టి. నారాయణ రావు వెల. రూ. 2


## చెరువుల అభివృద్ధి బాధ్యత పంచాయితీలకే ఇవ్వాలి
## 16శాతం జెడ్.పి. నిధులు చెరువులకే కేటాయించాలి

కొన్ని లక్షల సంవత్సరాల నుంచి భారతదేశంలో ప్రతీ గ్రామానికీ 2-3 చెరువులు ఉండేవనటం కన్నా చెరువుల చుట్టూ గ్రామాలు ఏర్పడ్డాయి అనటం సబబు. ఎత్తైన ప్రాంతాల నుంచి వచ్చే సెలఏర్లూ, వాగులూ, నదులూ ఒక్కక్క చెరువునే నింపి, ఆ చెరువు నిండిన తర్వాత మరో చెరువును నింపుతూ సముద్రం దాకా గొలుసుకట్టులా చెరువులుండేవి. అందరూ అన్ని ప్రాంతాలు తమ ప్రాంత శీతోష్ణస్థితులు, భూసారాన్ని బట్టి పంటలు వేసేవారు. ఆ పంటలు ఎక్కువగా పండితే, కావాల్సిన చోటికిదాన్ని తరలించటానికి వ్యాపారులు, రవాణా సౌకర్యం ఉండేవి. వేసవికాలంలో స్థానిక ప్రజలు చెరువుమట్టిని సారంకోసం తమ భూములకు తరలించే వాళ్ళు. కొంత బంకమట్టిని మేటగా వేసి కుమ్మర్లు ఇటుకలు, పెంకులు, కుండలు, ఇతర పాత్రలు తయారు చేసేవారు. ఆ ఇటుకలు, పెంకులుపయోగించి ధారాళంగా గాలీ వెల్తురు వచ్చే ఇళ్ళ నిర్మాణాలు జరిగేవి. ఆవిధంగా స్థానికంగా అందర్కీ ఏదో ఒక పని వేసవి కాలంతో సహా ఉండేది. 60-70 శాతం భూమి ఎప్పుడూ దట్టమైన అడవులతో మేఘాల్ని ఆకర్షించి సమృద్ధిగా వర్షాలు కురిపించేవి. ఎండల్ని వేడిని తగ్గించేవి.

బ్రిటీష్‌వారికి ముందుకాలంలో నీటిపారుదలకు కాకతీయ, విజయనగర, నిజాం రాజుల కాలంలో చెరువులు, ఆనకట్టలు నిర్మించి వ్యవసాయభివృద్ధికి కృషి చేసారు. అయితే ఈ అభివృద్ధి ఆయా కాలాలలో పాలకులుగా వున్న బ్రాహ్మణ, క్షత్రియ, అగ్రకులాల వారే లబ్ధిపొందారు.

బ్రిటీష్ వారికాలంలో దేశంలో తీవ్ర క్షామ, కరువులు సంభవించి లక్షలాది ప్రజలు చనిపోవటం, వలసపోవటంతో ప్రభుత్వానికి రెవిన్యూ ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది. ఈ పరిస్థితుల నివారణకు పరిశీలన జరిపి 1841లో రాజమండ్రి వద్ద దవళేశ్వరం ఆనకట్టని నిర్మించి కాలువల ద్వారా నీటిని మళ్ళించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడ్డారు. 1851లో కృష్ణానదిపై బ్యారేజి నిర్మించి కాలవల ద్వారా నీరు పొలాలకు మళ్ళించడం ద్వారా 20 లక్షల ఎకరాల ఆయకట్‌కు నీరంది ఆయా ప్రాంతాల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధికి బాటలు వేసింది. ఈ రెండు పథకాలు లాభాలు రావడంతో రాయలసీమలో కె.సి. కెనాల్ నిర్మాణం చేపట్టారు. కె.సి. కెనాల్ నిర్మాణంలో నష్టాలురావటంతో బ్రిటీష్ ప్రభుత్వం ఈస్ట్ ఇండియా కంపెనీకి నష్టపరిహారం చెల్లించి ఈ ప్రాజెక్టును ప్రభుత్వ ఆధ్వర్యంలోకి తీసుకున్నారు. నష్టాలు ఎందుకు వచ్చాయో పరిశీలించేందుకు ఒక కమిటీ వేసింది.

ఈ కమిటీ వెనుకబడిన ప్రాంతాలలో ప్రాజెక్టుల నిర్మాణంలో ముడిసరుకుల రవాణా ఆవిరి నష్టాలు, భూములోకి నీరు ఇంకటం వలన నష్టాలు వచ్చాయని తేల్చింది. 1872లో బ్రిటీష్ హౌస్ ఆఫ్ కామన్స్ నియమించిన సెలెక్ట్ కమిటీ, పెట్టిన పెట్టుబడిపై వడ్డీనే కాకుండా 10 సం॥లో అసలును కూడా రాబట్టే విధంగా వుండాలని, లాభాల్లేకుండా ప్రాజెక్టుల్ని చేపట్టవద్దని సిఫార్సు చేసింది. స్వాతంత్ర్యానంతరం అధికారంలోకి వచ్చిన దేశీయ పాలకులు వారిచట్టాలు, విధానాలు యధాతథంగా అమలుచేసారే తప్ప మన అవసరాల అనుగుణంగా విధానాల మార్పు చేయలేదు.

స్వాతంత్ర్యానాంతరం ప్రభుత్వం చేపట్టిన ఆధునిక నిర్మాణాలు నాగార్జున సాగర్, శ్రీశైలం, అనేక భారీ మధ్యతరహా ప్రాజెక్టులు రాష్ట్రంలో వున్న చెరువుల వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం వలన చిన్ననీటిపారుదల రంగం అభివృద్ధి వ్యూహంలో చితికిపోయింది. అనేక చెరువులలో పూడిక ఏర్పడి, ఆక్రమణకు గురయి సహజంగా వున్న నీటిపారుదల వ్యవస్థను, ఆ చెరువుల పై ఆధారపడి ప్రజలు నిర్వహించుకునే వ్యవస్థను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొనడం ద్వారా ఏళ్ళతరబడి నిర్వహణలేక ఎటువంటి మరమ్మత్తులు నోచుకోలేదు. ఈ పెద్ద ప్రాజెక్టులు లక్షలాది మందిని నిర్వాసితులను చేశాయి.

ఆయా గ్రామాలలో చెరువుల ద్వారా నీటి పంపకాన్ని, నిర్వహణను ఆయా గ్రామ ప్రజలే నిర్వహించుకునే స్థితినుండి ప్రభుత్వంపై ఆధారపడే స్థితి కల్పించడం ప్రజల్ని నిర్వహించుకోనీయకుండా, ప్రభుత్వం నిర్వహించక సహజ చావుకి దారితీసేస్థితికి తెచ్చారు. ప్రభుత్వం చేపట్టిన భారీ ప్రాజెక్టులు, లేదా దయతల్చి విదిల్చిన నిధులతో ఒకటి అరా చెరువుల మరమ్మత్తులు తప్ప చెరువుల అభివృద్ధికి తగిన శ్రద్ధ పెట్టలేదు.

పెట్టుబడిపై తగిన రాబడి, కాస్ట్‌బెనిఫిట్‌రేషియో పై ఆధారపడి చేపట్టిన ప్రాజెక్టులు కూడా సకాలంలో నిధులు కేటాయించక ఏళ్ళ తరబడి సాగదీసి అనేక రెట్లు అంచనాలు పెరగడం, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు ప్రయోజనాల కనుగుణంగా ఈ పథకాలను రూపొందించి కొనసాగిస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ భారీ ప్రాజెక్టుల నిర్మాణం పై సమీక్షించి పెట్టుబడి పై తగిన వడ్డీ రావడం లేదని వృధా ఖర్చులు చేయడం కన్నా భారీ ప్రాజెక్టుల నిర్మాణం ఆపివేయడం మంచిదని పేర్కొంది.

వెనుకబడిన రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో ప్రభుత్వ విధానాల ఫలితంగా, అభివృద్ధి నమూన వల్ల వెనుకబడి వున్నాయనేందుకు ఆధారాలున్నాయి.

ఉదా: రంగారెడ్డి జిల్లాలో కృష్ణా నది ఉపనది మూసీనది, గోదావరి ఉపనది మంజీరానది, అనేక వేల గొలుసు కట్టు చెరువులున్నాయి. చిన్న నీటి పారుదల వ్యవస్థ నిర్లక్ష్య వైఖరితో శిధిలావస్థకు చేరుకున్న ఫిరంగి నాలా, దీనిపై ఆధారపడ్డ 40పైగా చెరువులు 10 వేల ఎకరాల ఆయకట్‌దారులకు జరిగిన నష్టం అంతాఇంతా కాదు. రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, అవుటర్‌రింగ్ రోడ్డు నిర్మాణాలు, పుట్టగొడుగుల్లా వచ్చిన ఇంజనీరింగ్ కాలేజీలు, చెరువులు, ఆక్రమణకు, భారీ కందకాలు చేసి చెరువు మట్టిని ఈ నిర్మాణాలకు తరలించిన ఫలితంగా గొలుసుకట్టు చెరువుల వ్యవస్థ విధ్వంసానికి గురైంది. ఇదంతా అభివృద్ధి పేరుతో చేసిన విధ్వంసమే. సహజ నదులు, భారీప్రాజెక్టులు లేక చిన్న చెరువులు ధ్వంసమయిన రంగారెడ్డి జిల్లాలో భూగర్భజలాలు తగ్గిపోయి కృష్ణా నీటిపై పూర్తిగా ఆధారపడాల్సిన స్థితిలో భాగ్యనగరం నిర్మితమై ఉంది. శిథిలావస్తకు వచ్చిన చెరువులను పూడ్చి దానిపై ఇళ్ళు కట్టడంతో అనేక వేల చెరువులు అదృశ్యమైయాయి.

అదిలాబాద్ జిల్లా సంవత్సర సగటు వర్షపాతం 1151 మి.మి వుండి జిల్లాలో 1000కి పైగా చెరువులు ద్వారా 1 లక్ష 40వేల ఎకరాలు సాగు అవుతుంది. అదిలాబాద్ జిల్లా వైశాల్యం 16,128 చ.కి.మీ. కాగా 47 శాతం 7600 చ.కి.మీ. అటవీప్రాంతంగా వుంది వ్యవసాయానికి అనువైన భూమి 15 లక్షల ఎకరాలు కాగా (30శాతం) ఇందులో చిన్న నీటి పారుదల ద్వారా 1 లక్ష 40 వేల ఎకరాలు సాగులో వున్నాయి. రాష్ట్రంలో అత్యధిక చెరువులు, వర్షపాతం కలిగిన ప్రాంతం అదిలాబాద్ జిల్లా. చెరువుల నిర్వహణలు నిర్లక్ష్యం ఫలితంగా ఏటికేడాది చెరువులకింద వ్యవసాయం తగ్గుతూ వస్తుంది. భారీ మద్యతరహా పథకాల ద్వారా 1.52 లక్షల ఎకరాలు 691 చెరువుల ద్వారా 1.46 లక్షల ఎకరాలు సాగులో వుంది. ఇంకా నిర్మాణంలో భారీ మధ్యతరహా ప్రాజెక్టులు సరస్వతి కాలువ, సుద్దవాగు, ఎర్రవాగు, కొమరభీం ప్రాజెక్టుల ద్వారా 69 వేల ఎకరాలు చిన్న నీటి వనరులు చెరువుల ద్వారా 30 వేల ఎకరాల సాగవుతుందని ప్రతిపాదించారు.

1995-2002 వరకు భారీ, మధ్యతరహా పథకాల ద్వారా 1 లక్ష 22 వేల ఎకరాలు 217 కోట్ల వ్యయంతో అమలు చేసారు. ఇదే కాలంలో చిన్ననీటి పారుదల కింద చెరువుల నిర్మాణానికి 40 కోట్లు వ్యయం చేసి 42 వేల ఎకరాలు సాగులోకి తెచ్చారు. భారీ, మధ్యతరహా పథకాల అమలులో ప్రాజెక్టు, కాలువలు పూర్తియినా పంటకాల్వల నిర్మాణం జరగక భూములకు నీరందని స్థితి, కాల్వ ఎగువ భాగంలో అధిక వాడకం, కింద ప్రాంతంలో నీరందకపోవడం, భూములు చదునుచేయడం వంటి పనుల జాప్యం వలన, నిధుల కేటాయింపులో పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం వలన అంచనాలు అనేక రెట్లు పెరిగిపోతున్నాయి. చిన్నతరహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ వ్యయం చిన్నగా ఉండటంతో పర్సంటేజి లంచాలు మరిగిన అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయనాయకులు పెద్దతరహా నీటిపారుదల ప్రాజెక్టులపై సహజంగానే తమ దృష్టి కేంద్రీకరించారు. ధనయజ్ఞాన్ని ప్రారంభించారు.

నేటి సంస్కరణల యుగంలో ప్రతీదాన్ని వినిమయ సరుకుగా మారుస్తూ సాగునీటికి ధర నిర్ణయించాలనే ఆలోచనలో మీటర్లు పెట్టడం ద్వారా డబ్బు చెల్లించి నీరు కొనుక్కోమని రైతులకు చెప్తున్నారు. వాణిజ్య విధానాలు, కార్పొరేట్ వ్యవసాయంకు అనువుగా భూమి చేతులు మారుతోంది. వ్యవసాయం గిట్టుబాటు కాకుండా వుండే విధంగా సబ్సిడీలు తగ్గించడం, ముడిసరుకులు ఎరువులు, విత్తనాలు ధరలు పెంచడంతో రైతులు నిరాశనిస్పృహల్లో వున్నారు.

ఈ నేపథ్యంలో పంచాయితీల ఆధ్వర్యంలో చెరువులను వుంచి జిల్లా పరిషత్ రాబడిలో 16శాతం విధిగా చెరువుల నిర్వహణకు నిధులు ఖర్చుపెట్టేటట్లుగా, చెరువుల నిర్వహణను రైతులే నిర్వహించుకొనేటట్లుగా, చెరువులు, కాల్వల వ్యవస్థను ప్రజల పరం చేయాలని చెరువులపై ప్రజల హక్కులను పునరుద్ధరించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిదిద్ది ప్రజాస్వామికంగా వున్న నీటిని సక్రమంగా పంచుకోవడం ద్వారా అన్ని అధికారాలు పంచాయితీకే అని నినదిస్తూ ప్రజలు ఉద్యమించాల్సిన తరుణం ఇదే. గ్రామ పున:నిర్మాణానికి శ్రీకారం చుట్టాలి.

కె.జె.ఆర్. తో నారాయణరావు

**వ్యక్తిత్వ వికాసానికి సమాజంలో అందరికి ఉపయోగపడేది జ్ఞానం.**

# వెనుకబాటుతనాన్ని లోకవిద్యకు ఆపాదించిన తెల్లవాడు

లోక విద్య-అవగాహనతో వెనుకబాటు తనాన్ని అర్థం చేసుకోటానికి భారత సమాజాన్ని నాలుగు ముఖ్యమైన భాగాలుగా విభజించవచ్చును. అవి సంప్రదాయ, ఆధునిక, దళిత మరియు ఆదివాసి విభాగాలు. సంప్రదాయ విభాగం అంటే ఆంగ్లేయుల పాలన కంటే ముందు జీవనాధార వృత్తుల ననుసరించి విద్య పొందిన శిక్షణతో జీవించే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే నాలుగు తరగతులుగా సమాజం విభజించబడింది.

ఆధునిక విభాగం అంటే 19 శతాబ్ది ఆరంభంలో నేర్చుకున్న విద్య, పొందిన శిక్షణతో జీవనాధారం పొంది శతాబ్దం చివరిలో బాగా బలపడినదే. దళితులు మాత్రం అంటరాని కులంగా సామాజికంగా ఆర్థికంగా సంప్రదాయ విభాగంలోని ఉన్నత కులాల చేత వెనుకకు నెట్టబడ్డారు. అయితే ఆదివాసి జాతి వారు మాత్రం గ్రామాలకు, పట్టణాలకు దూరంగా అడవులలో సంప్రదాయ పద్ధతితోకాని, ఆధునిక పరిజ్ఞానానికీ దూరంగా తమ స్వంత లోకజ్ఞానంతో జీవనం సాగించేవారు.

సంప్రదాయ విభాగం (లోక విద్యాధర సమాజం) ప్రజలు తాము నేర్చుకొన్న వృత్తుల (లోక విద్య) పై ఆంగ్ల పరిపాలనకు వేల సంవత్సరాల ముందు అభివృద్ధి చెంది జీవితాలకు మరియు సమాజానికి మూలాధారంగా ఏర్పడింది. అలాంటి సమాజం ఏర్పాటు, దాని పరిపాలనా విధానం, దాని అభివృద్ధి, దాని జీవితాశయం క్లుప్తంగా దానినే ఆంగ్ల పరిపాలనకు ముందున్న నాగరికత అని చెప్పవచ్చును. ప్రప్రథమంగా ఆంగ్లేయులు తమ వ్యాపార విస్తరణకు, తదుపరి పరిపాలన మరియు భారత ఉపఖండంలోని ప్రజలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవటానికి లోక విద్యాధర సమాజం అశాస్త్రీయమైనదని, పనికి రాని పాత విధానం అని, అనుభవసాధ్యము కాని విధానం అని ప్రజలను మభ్యపెట్టి అట్టి సమాజాన్ని మార్చి ఆధునిక విభాగానికి అంకురార్పణ చేశారు. ఈ విషయం మెకాలే (ప్రభువు) అప్పటి విద్యావిధానం పై అతినీచంగా "భారత దేశం మరియు అరబ్ దేశాలలో వున్న మొత్తం సాహిత్య గ్రంథాలు ఐరోపాలోవున్న మంచి గ్రంథాలయంలో ఒక అలమరలో వున్న గ్రంథాలకు కూడా సమానం కావు, అన్న విషయాన్ని కాదనే వారు ఒక్కరు కూడా లేరు" అన్న దాన్ని బట్టే ఆధునిక ఆలోచన అర్థం అవుతుంది.

**బి) సంప్రదాయ సమాజంలోని వృత్తులు :**

సంప్రదాయ సమాజంలో నిర్వర్తించే వృత్తుల ఆధారంగా కులాలు ఉపకులాలుగా వర్ణించబడ్డాయి. ప్రజలు తమ కులవృత్తులు తప్ప వేరే వృత్తులు చేసే వారు కాదు. (భారతీయుల కళలు నేర్చుకోవటం చాలా కష్టం. ఒకే కులంలో తండ్రి నుండి తనయుడు నేర్చుకొంటాడు. అదే వృత్తిని చేపడతారు. ఆ కులానికి నష్టం గలిగించే ఏ పని చేసినా కులం నుంచి వెలివేసే చాలా భయంకరమైన శిక్ష వేయటమే కాక వివరణ యిచ్చుకొనే అవకాశం కూడా లేదు. ఆహారాన్ని కొనటానికి కనీసవసరాలకు సరిపోను ద్రవ్యం వుంటేచాలు, ఎక్కువ డబ్బును అసలు ఆశించేవారు కాదు). ఎవరైన తమ కుల వృత్తిని కాని మారి వేరే వృత్తిని ఎంచుకొన్నట్లయితే కులంనుంచి వెలివేసే వారు. చదవటం, శిక్షణ, నేర్చుకోవటం ఆ తెగలో కుటుంబాలలోనే పిల్లలు, పనిద్వారా నేర్చుకొనే వారు. పనిలో 'పాండిత్యము' గల వ్యక్తే ఆ ప్రాంతానికి గురువుగా వ్యవహరించేవారు. అటువంటి గురు సమూహమే నాటి గ్రామపంచాయితీ.

'సమాజ ఉన్నతికి అభివృద్ధికి ప్రతీకులం భాగస్వాములయినారు. (...భారత సమాజ సమతుల్యానికి సంప్రదాయకంగా, సమాజంలోని అన్ని వర్గాలనుంచి వ్యక్తుల అనుకూలమైన విద్యను పొందటమేగాక, సామాజిక, సాంస్కృతిక కళలలో కూడా అవసరాన్ని బట్టి బాహాటంగా, తగిన విధంగా, గౌరవంగా విస్తారంగా పాల్గొనేవారు) ప్రతి ప్రత్యేక కార్యకలాపానికి ప్రత్యేక ఆదరణ లభించేది. వృత్తులు మార్చటానికి, పై అధికారస్థానాలు అధిరోహించటానికి సమాజం వత్తిడి వున్నట్లు కనుపించదు. కాలక్రమేణ విద్య మరియు వృత్తులకు ఆధునిక సమాజంలో ప్రాధాన్యత పెరిగి, సంప్రదాయ సమాజములో అందరికి లభించే విద్య ముఖ్యంగా బ్రాహ్మణ కులం కాని వారికి లభించే విద్య మటు మాయమైంది. సంప్రదాయ కులాలు, వారి వృత్తులు కూడా అంతమయిపోయి, సాలెవారు నేత కర్మాగారాలలో కార్మికులుగా, రైతులుగా, వ్యవసాయ కార్మికులుగా తోటమాలీలుగా, క్రింది తరగతి శూద్రులు మరియు దళితులు పాకీ పని మొదలైనవి చేసే వారుగా మారారు. ప్రస్తుతము వ్యవసాయం మరికొన్ని చేతి వృత్తులు చేసుకొనే శూద్ర కులాలు (నేత, వడ్రంగి, కంసాలి, కమ్మరి మొదలైన పనులు చేసే వారు) తప్ప సంప్రదాయ విభాగంలో జీవనం సాగించే (ఆంగ్లేయుల కాలానికి ముందున్న సంస్కృతి) వారందరు విపరీతమైన వత్తిడికి నశించి పోయేదశకు చేరింది. అయినప్పటికి చాలా మంది ప్రజలు వారి లోక విద్యనే జీవనోపాధిగా చేసుకొని బ్రతుకుతున్నవారిని దారిద్ర్యరేఖ క్రింద వున్న పౌరులుగా (బిపియల్) వివరించటం మొదలైంది.

**సి) ఆధునిక సమాజంలో వృత్తులు :**

ఆంగ్లేయుల పరిపాలన అవతరించి, పరిపాలన సంస్థలు పెరగటంతో క్రొత్త విద్య, ఆరోగ్యం, ఉత్పత్తి మొదలైన సంస్థలు ఆవిర్భవించాయి. వారి పరిపాలన వ్యవస్థలకు అనుకూలంగా సేవ చేయటానికి ప్రజలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవటానికి అనుగుణంగా క్రొత్త విద్యా సంస్థలలో బోధన మరియు శిక్షణ కార్యక్రమాలు రూపొందించారు. తరువాత వారిద్వారా క్రమపద్ధతిలో విధించిన పన్నులు మరియు ముడివస్తువులు సేకరణ పెట్టుబడి వస్తువులు, వ్యాపార వస్తువులు మరియు సేవలను అందించటం, ఉత్పత్తిచేయటం కూడా వారి ద్వారా చేయించేవారు. ఆంగ్ల రాజ్యాధికారంతో వచ్చిన కొత్త సంస్థలు ఉద్యోగ అవకాశాలతో, సంప్రదాయ సమాజంలో కులాల ఆధారంగా జరిగే శిక్షణ మరియు వృత్తుల ఏర్పాటు విధానం దెబ్బతిన్నది. కొత్త సంస్థలలో ఉద్యోగాలు అందరికీ అవకాశం ఉండటం వలన పోటీ పెరిగి ఎవరైతే కొత్త విద్యా విధానంలో సామర్థ్యాలు పొందుతారో వారు ఉద్యోగాలలో నియమింపబడేవారు. ఎవరైతే ఆంగ్ల భాషలను నేర్చుకొన్నారు. వారికి కొత్త ఉద్యోగాల తలుపులు తెరచివుండేవి. సంప్రదాయంగా బ్రాహ్మణులు దేవాలయాలలో పూజారులుగా మతపరమైన ఆచారాల చేయించటంవలన సంస్కృతంలో వేదగ్రంథాలలో శిక్షణ పొందేవారు. బ్రాహ్మణ పిల్లలకు యింటి దగ్గర వ్యక్తి గతమైన బోధన చేసేవారు. వారికి స్థానికమైన వృత్తులుగాని, భూమి కాని ఉండేది కాదు అక్షర జ్ఞానం ఉండేది కనుక ఆధునిక విభాగంలో ఉద్యోగాలకు ప్రయత్నించేవారు. మిగతా ఉన్నత కులాలవారు కూడా కాలక్రమేణ ఆధునికి విభాగంలో ఉద్యోగాలు పొందేందుకు కొత్త అర్హతలు, నైపుణ్యాలు పొందేవారు. బ్రాహ్మణులు అధికార వర్గంలో మరియు విద్యలో రచయితలుగా, న్యాయవాదులుగా, పాఠశాలలో ఉపాధ్యాయులుగా తరువాత ఇంజనీర్లు, వైద్యులు మరియు శాస్త్ర సంబంధమైన నిపుణులుగా బలపడినారు. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల విద్యావిధానాన్ని పెరుగుతున్న ప్రభుత్వ, పారిశ్రామికరంగాల అవసరాలకు బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టారు. సంప్రదాయ విద్య, ఆరోగ్యం, పరిపాలన, కొట్లాటలు, భేదాభిప్రాయాలుకు తీర్పు చెప్పే పంచాయితీలు, సముదాయాలు మొదలైన సంస్థలకు బదులు బ్రిటన్‌లో వున్నటువంటి సంస్థల లాంటివి స్థాపించి పశ్చిమ దేశాల సంస్కృతిని, విజ్ఞానాన్ని, జీవిత విధానాన్ని చాలా తీవ్రంగా వ్యాపింపచేశారు. పట్టణాలలో వున్న ఉన్నత కులాలు ఈ సంస్కృతిని, జీవన విధానాన్ని అలవరచుకొనటమే గాక దానిని వృద్ధి కూడా చేశారు.

**డి) సంప్రదాయం నుండి ఆధునిక విభాగానికి మార్పు చెందిన విధానం :**

ప్రజానీకం సంప్రదాయ విభాగం నుండి ఆధునిక విభాగానికి మార్పు చెందిన వేగము సమాజ అభివృద్ధికి సూచిక కావాలి. ఎక్కువమంది బ్రాహ్మణులు సులభంగా మార్పు చెందినారు కాని మిగతా కులాల వారు 19వ శతాబ్దం చివరలో వస్తున్న ఆధునిక సమాజం, ఆ జీవన విధానంలో అవకాశాల కొరకు అన్వేషణ మొదలుపెట్టారు. ఈ మార్పులో చాలామంది శూద్ర కులాల వారు విపరీతమైన కష్టాలపాలై చివరకు ఆధునిక పట్టణ సమాజం అంచున బిచ్చగాళ్ళుగా జీవించాల్సి వచ్చింది. పరిస్థితుల ప్రభావం వలన, ఆంగ్లేయుల ప్రోద్బలం వలన లోక విద్య క్రమంగా అడుగున పడిపోయి లోక విద్యాధర సమాజ ఆయువు పట్టు మాయమైపోయింది. ఏమి ఆధారంలేక పూర్వీకుల నుంచి వచ్చే వృత్తి విద్యలేక మునిగి పోయే స్థితిలో ఏ పుల్ల దొరికితే దానిని పట్టుకొని మర్యాదలేని జీవితాలను గడుపుచున్నారు. ఇది ఏమీలేని వారి పందెమైంది. ఈ జీవిత పందెంలో ప్రతి ఒక్కరు మరొకరిని అధిగమించటానికి ప్రతి ఒక్కరు తమలో వున్న విశిష్టతను తమ వారికి చూపించి గుర్తింపు పొందే ప్రయత్నం ఆధునిక సమాజంలో జరుగుతుంది. ఇందులో ఒకే ఒక ముఖ్యమైనది నిమ్నకులాలలో పుట్టటం. సమాజంలో అట్టడుగువర్గాల పోరాటాలవల్ల వెనుకబడిన తనాన్ని గుర్తించి వెనుకబడిన జాతులు, దళితకులాలు, యిప్పుడు మతము మార్చుకున్న అల్ప సంఖ్యాక వర్గాలను గుర్తించటం గమనిస్తున్నాం. పుట్టుకతో వచ్చిన ఈ విధమైన వెనుకబాటు తనం ఆధారంగా రిజర్వేషన్ అనే ఆయుధంతో ఆధునిక విభాగంలో ప్రవేశించటానికి చాలామందికి ఆధారమయింది. ఈ విధంగా నిర్వచించిన వెనుకబాటుతనం, లోకవిద్యకు ఎదురెదురుగా ఆధునిక విజ్ఞాన వ్యవస్థ ప్రవేశానికి ఒక యంత్రంలాగా పనిచేసి సంప్రదాయ పద్ధతి నుండి ఆధునిక విభాగానికి మార్పు చెందుతుంది. కాని సంప్రదాయ విజ్ఞాన వ్యవస్థల (లోకవిద్య) వెనుకబాటుతనాన్ని కాదు.

**ఇ) రిజర్వేషన్‌ను హక్కుగా కోరటం :**

గత 100 సంవత్సరాలుగా లోకవిద్యాధర సమాజ రాజకీయనాయకులు ఆధునిక విభాగంలో విద్య మరియు ఉద్యోగాలకు రిజర్వేషన్‌ను సమాజ సభ్యులకు కోరుతున్నారు. దళితులు ముఖ్యంగా 20వ శతాబ్దంలో ఈ హక్కు కొరకు ప్రయత్నించి డా॥ అంబేద్కర్ ద్వారా రాజ్యాంగ పరంగా శాసనసభ విద్యా సంస్థలలో, ఉద్యోగాలలో రిజర్వేషన్‌ను దళిత మరియు ఆదివాసులు పొందగలిగారు. మిగతా వెనుకబడిన కులాలు, ఎక్కువగా శూద్ర కులాలు 19వ శతాబ్దం చివరి భాగము నుండి దీని కొరకు ఆందోళనచేసి కొంత వరకు రిజర్వేషన్ సాధించుకొన్నారు. కాని యిది దేశంలో కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. (మద్రాసు రాష్ట్రంలో బ్రాహ్మణులు కాని వారు పోరాటాన్ని పెద్ద ఎత్తున చేసి రాజకీయంగా, సామాజికంగా మంచి ఫలితాలు పొందారు). భారత రాష్ట్రపతి రాజ్యాంగ పరంగా చేసిన వెనుకబడిన వర్గాల కమిషన్ వెనుకబడిన వర్గాలను, వారిజనాభా, ప్రాంతాల వారీగా పంపిణీని సరియైన ఆధారాలతో ప్రభుత్వానికి అందించాలని కోరింది. దాని ప్రకారం యీ వర్గాలకు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్‌ను వర్తింప చేయాలని సూచించింది. 1979లో మండల్ కమిషన్ వెనుకబడిన తరగతుల తెగల పట్టికను తయారు చేసి రిజర్వేషన్ యివ్వాలని కోరింది. సుప్రీం ధర్మాసనం మొత్తం రిజర్వేషన్‌లు 50శాతం మాత్రమే వుండాలని ప్రకటించింది. అంటే విద్యాలయాలలో సీట్లు/ఉద్యోగాలలో/హోదాలలో 50శాతం దళిత కులాలకు ఆదివాసులకు, యితర వెనుకబడిన కులాలు, మత మరియు భాషా అల్ప సంఖ్యాకులకు రిజర్వు చేయబడి వుంటాయి. మిగతా 50శాతం అందరూ పోటీలో పాల్గొనే అవకాశం వున్నది. ఎవరికీ ప్రాధాన్యతలేదు. చాలా తెగలకు చెందిన వారు తమకు కూడా వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ కావాలని నిరంతరం కోరుతున్నారు. ఉన్నత కులాలకు చెందిన వారు మాత్రం కులం/తెగల ఆధార రిజర్వేషన్ కాకుండా ఆదాయం పైన ఆధారపడిన బీదవారికి రిజర్వేషన్ కావాలని కోరుతున్నారు.

**వెనుకబాటు తనమే సమస్య :**

వెనుకబాటు తనాన్ని ఎన్నిక చేయటం, దాన్ని అర్థం చేసుకోవటం, "నిర్వచించటం" మీదనే ఆధారపడివున్నది. క్రీ.శ. 1500 తరువాత కాలంలో ముఖ్యమైన అంశం ఏమిటంటే క్రిష్టియన్ ఆక్రమణ దారులు, ఆక్రమణకు గురైన పాశ్చాత్యులు కాని వారిని "వెనుకబడిన వారని" ప్రకటించారు. దాని ద్వారా వారిని రెండవతరగతి పౌరులుగా చూసేవారు. (కాని యిప్పుడు మనము దానిని అర్థం చేసుకోవటం, నిర్వచించటం స్వదేశానికి చెందిన మరియు భారత పౌరులకు చెందినదని గమనించాలి.) బ్రిటిష్ వారికి ముందు భారతీయ సమాజం కులాలతో అంచెలంచెలుగా విభజింప బడినట్లు వర్ణించడమైనది. ఈ అంచెలంచెల విధానం ఏ రాజ్యాధికారంతో విధించబడక హిందువుల మనసుల్లోనే అది గాఢంగా నాటుకొనిపోయినట్లనిపిస్తుంది. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, ఈ అంచెలంచెలుగా వున్న కులాలే తప్పని సరిగా లేక తమంతట తామే కొన్ని కులాలు యితర కులాలతో పోల్చితే వెనుకబడినట్లుగా ఆధునిక సమాజం, ఆర్థిక విధానం భావించిందా? అట్లా అయినట్లయితే 'వెనుకబాటు తనాన్ని" గుర్తించటానికి ఆధారం ఏమిటి? అట్లా కానట్లయితే, బాహ్యంగా గ్రహించిన జ్ఞానం మీదనే నిర్వచించిన దాని ఆధారంగా వెనుకబాటు తనాన్ని న్యాయంగా యివ్వవచ్చునని గుర్తించటం జరిగిందా? అయితే ఈ నిర్వచనం ఎంత వరకు సరియైనది? ఇలాంటి ప్రశ్నలన్నింటికి జవాబు కొరకు కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీలు / కమిషన్‌లు వెనుకబడ్డకులాలు, తెగలను నిర్ణయించటానికి తీసుకొన్న ప్రమాణాలు ఏమిటో పరిశీలిద్దాం. (చాలా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కమిషన్‌లను ఏర్పాటు చేసి కులాలు, తెగలను గుర్తించి వాటిని వెనుకబడిన తరగతులుగా వర్గీకరించటానికి కొన్ని ప్రమాణాలు ప్రతిరాష్ట్రం నిర్ణయించింది. అలా గుర్తించిన కులాలకు, తెగలకు ఎంత రిజర్వేషన్ యివ్వాలనేది కూడా ఆయా రాష్ట్ర కమిషన్‌లు నిర్ణయించాలి. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీలు ఏయే ప్రమాణాలు పాటించి నిర్ణయాలు తీసికొన్నవో పరిశీలిద్దాం)

**ఎ) వెనుకబడిన కులాలు - వెనుకబాటు తనాన్న గుర్తించటానికి అనుసరించిన ప్రమాణాలు.**

1. 1953 సం॥లో రాష్ట్రపతి ఏర్పరిచిన మొట్టమొదటి కమిషన్ కాకాకలేల్కర్ కమిటి.

వెనుకబాటు తనాన్ని గుర్తించటానికి కులమే ప్రధానమైన ఆధారం అనే ప్రమాణాన్ని సూచించింది.

**సుప్రీమ్ ధర్మాసనం పై నుదహరించిన ప్రమాణాన్ని విమర్శించుతూ, క్రింది ప్రమాణాలను చూపించింది.**

**సామాజిక వెనుకబాటు తనం**

1. ఆర్థికంగా పేదరికం వున్న కులం లేక వర్గం.
2. హిందుకులాల అంచెలలో అదిపొందిన స్థానం.
3. సంప్రదాయంగా వృత్తిని బట్టి హీనమైన స్థాయిగా చూడబడే కులాలు, వర్గాలు
4. నివాస ముండే స్థలం.
5. చదువులో (అక్షరాస్యతా) వెనుకబాటు తనం.

విద్యార్థులు, రాష్ట్ర సరాసరి విద్యార్థుల కంటే చాలా తక్కువ వున్నట్లయితే అలాంటి కులాలు, తెగలు చదువులో వెనుకబడినవారుగా గుర్తించాలి.

**2. 1979 సంవత్సరంలో రాష్ట్రపతి బి.పి. మండల్‌తో రెండవ కమిషన్‌ను ఏర్పాటు చేశారు.**

ఈ కమిషన్ సామాజిక, మరియు విద్యలో వెనుకబాటు తనానికి సూచికలు లేక ప్రమాణాలు ప్రతిపాదించారు.

**ఎ) సాంఘికంగా వెనుకబాటు తనం**

కూలిపని మీదనే ఆధారపడి బ్రతికే కులాల / వర్గాల వారిని సమాజంలో వెనుకబడిన వారుగా భావిస్తారు.

రాష్ట్ర సరాసరి కంటే గ్రామాలలో తక్కువలో తక్కువ 25శాతం ఆడవారు, 10శాతం మగవారు పట్టణాలలో అయితే తక్కువలో తక్కువ 10శాతం ఆడవారు, 5శాతం మగవారు 17 సంవత్సరాలలోపు వివాహాలు చేసుకొనేవారు

రాష్ట్ర సరాసరికంటే తక్కువలో తక్కువ 25శాతం ఆడవారు కూలిపనికి పోయేవారు.

**బి) విద్యలో వెనుకబాటు తనం**

5-15 సంవత్సరాల వయస్సుగల పిల్లలు ఎప్పుడూ బడికిపోని కులాలు/తెగలు, రాష్ట్ర సరాసరికంటే 25శాతం ఎక్కువగా వున్నవారు. రాష్ట్ర సరాసరికంటే 25శాతం ఎక్కువ మంది 5-15 సం॥ల వయస్సుగల పిల్లలు స్కూలు నుంచి వెళ్ళి పోయేవారు.

రాష్ట్ర సరాసరికంటే 25శాతం తక్కువ మెట్రిక్యు లేషన్ కలవారు.

**సి. ఆర్థిక వెనుకబాటు తనం**

రాష్ట్ర సరాసరి కంటే 25శాతం తక్కువ సరాసరి కుటుంబ ఆస్తులు గల కులాలు / వర్గాలు.

రాష్ట్ర సరాసరికంటే 25శాతం కంటే ఎక్కువ మంది కుటుంబాలు పూరిండ్లలో నివసించేవారు.

50శాతం నివాసాల కంటే ఎక్కువ మంది త్రాగేనీరుకు అరకిలో మీటరు కంటే ఎక్కువ దూరంలో వున్నవారు

రాష్ట్ర సరాసరి కంటే 25శాతం ఎక్కువ సంఖ్యలో కుటుంబాలు తిండికి అప్పులు తీసుకున్నవారు.

(పైన వివరించిన రకరకాల కమిటీలు/కమిషన్‌లు అన్ని కూడా ద్విజ్ వర్ణాలు అంటే బ్రాహ్మణులు, క్షత్రియులు లేక వైశ్యవర్గాలకు చెందని వారినే వెనుకబడిన తరగతులుగా గుర్తించారు. కాని ఈ కులాలను వెనుకబడిన తరగతులలోకి తీసుకోలేదు.)

**3. జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ వెనుకబడిన కులాలను నిర్వచించటానికి కొన్ని మార్గదర్శకాలు పెట్టింది. ఈ మార్గదర్శకాలలో ముఖ్యమైన సూచనలు**

**1) సమాజంలో వెనుకబాటు తనం**

1. సామాజికంగా వెనుకబడిన కులాలు, తెగలు.
2. (ఎ) వ్యవసాయం మీద ఆధారపడి, కూలిపనే జీవనాధారమై, వేరే ఏ విధమైన ఆధారం లేని కులాలు, తెగలు వారు.
   (బి) వ్యవసాయ / కూలి పనిచేసి ఆ జీతంతో కూలీతో జీవనం గడుపుతూ వేరే ఏ విధమైన ఆసరా లేని కులాలు, తెగలు
   (సి) ఆడవారు వ్యవసాయ పనులు మరియు యితర చేతిపనులు చేసి వచ్చిన కూలీతో సంసారాలను సాధారణంగా పోషించే ఆనవాయితి వున్న కులాలు, తెగలవారు.
   (డి) పిల్లలు వ్యవసాయ పనులు మరియు చేతిపనులు చేసి కుటుంబాలు పోషించటానికి తమ వంతు సహాయం అందించే తక్కువ ఆదాయం గల కుటుంబాలు గల కులాలు, తెగలు.
   (ఇ) సంప్రదాయంగా వంశపారం పర్యంగా నిమ్న వృత్తులు చేస్తున్న కులాలుగా గుర్తింపు పొందిన కులాలు, తెగలు.
   (ఎఫ్) సంప్రదాయంగా వంశపారం పర్యంగా అశుద్ధమైన / కళంకపరచే వృత్తులు చేస్తున్న కులాలుగా గుర్తింపు పొందిన కులాలు, తెగలు.
   (జి) దేశ దిమ్మరులు, పూర్తిగా స్థిరంగా వుండని కులాలు, తెగలు.
   (హెచ్) విముక్త జాతులుగా, గుర్తింపు చెందిన కులాలు, తెగలు

**2. విద్యలో వెనుకబాటు తనం**

1. రాష్ట్రం లేక జిల్లా అక్షరాస్యత వృద్ధివేగం కంటే 8శాతం కంటే తక్కువ గల కులాలు, తెగలు.
2. రాష్ట్రం లేక జిల్లా మెట్రిక్యులేట్స్ సరాసరి కంటే 20శాతం కన్నా తక్కువ వున్న కులాలు, తెగలు.
3. రాష్ట్రం లేక జిల్లాలో సరాసరి వున్న గ్రాడ్యుయేట్స్ కంటే 20శాతం కన్నా తక్కువ వున్న కులాలు, తెగలు

(పైన నిర్వచనం ప్రకారం వెనుకబాటు తనం అంటే కులమే ప్రధాన పాత్ర వహిస్తున్నట్లు కనబడుతుంది.)

2(ఎ), (ఇ) మరియు (ఎఫ్) నిర్వచనాలు ముఖ్యంగా గమనించాలి. ప్రముఖ సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం అనుసరించి బ్రాహ్మణకులం కాని వారందరు యీ కోవలోకి వస్తారు. వారందరి వృత్తులు లోకవిద్య పై (కులవృత్తులపై) ఆధారపడి నివసించే నేలమీద, ప్రదేశం విశిష్టత అనుసరించి వుంటాయి.)

**బి) వేరే వేరు కమిషన్‌లు ఉపయోగించిన ప్రమాణాలకు ఆధారాలు :**

చాలా కమీషన్‌లు కులాన్ని, విద్యను సాధారణ ప్రమాణాలుగా తీసుకొన్నాయి. విద్య అంటే ప్రభుత్వ సంస్థలతో స్థాపించబడి నడుపుతున్న, ప్రభుత్వ ప్రతినిధులచే గుర్తించబడిన పాఠశాలలో విద్యార్థులుగా చేరి అభ్యసించునది. మిగతా పాఠశాలలు, మార్గాలు, పద్ధతులు ద్వారా జ్ఞానాన్ని, శిక్షణను సంప్రదాయం ప్రకారం లేదా వేరే ఏవిధంగానైనా నేర్చుకొన్న దానిని విద్యగా పరిగణించరు. (అలాంటి పాఠశాలలకు పోకపోయినా ప్రభుత్వ సంస్థలు నిర్వహించే యోగ్యత పరీక్షలను రాసి అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులయితే, చదువుకొన్నవారుగా గుర్తిస్తారు.) వేరే విధంగా చెప్పాలంటే ప్రభుత్వ సంస్థల చేత జ్ఞానానికి, ప్రతిభకు యోగ్యతా పత్రం (సర్టిఫికేట్) పొందితేనే విద్యావంతుల కోవలోకి వస్తారు. మిగతా వారందరు విద్యలేని వారుగా, విద్యలో వెనుకబడినవారి కోవలోకి వస్తారు.

**సామాజిక వెనుకబాటు తనానికి సాధారణ ప్రమాణాలు :**

గుర్తింపు పొందిన వెనుకబడిన కులంలో సభ్యుడై వుండాలి. బ్రాహ్మణకులం కాని కులాలు, తరగతులు, దళితులు ఆదివాసులు యీ కోవలోకి వస్తాయి. ఈ వెనుకబాటు తనానికి సూచిక ఏమిటి? బ్రాహ్మణ కులం కాని వారు ఆర్థికంగా, ఉత్పత్తిదారులుగా, ఆలోచనా విధానంలో, పారంపర్యంగా, ఆకారంలో లేక మరేవిధంగానైనా బ్రాహ్మణులకంటే తక్కువ అని రుజువు వున్నదా? నిజంగా, ఆర్థికంగా మాత్రమే చూస్తే ఈ అంచెలంచెల వ్యవస్థ తిరగబడిపోయి వైశ్యులు, శూద్రులు, క్షత్రియ, బ్రాహ్మణుల కంటెపై అంచెలో వుంటారు. (బ్రాహ్మణ కులాలు కాని వారు ఆంధ్రప్రదేశ్‌లో మొదటి పోరాటం బ్రాహ్మణ కులాలు కాని ఉన్నత కులాలు వారు కూడా వెనుకబడిన వారు కాదని దృష్టి పెట్టి పోరాడారు.)

ఒకానొక కమీషన్ ఈ వెనుకబాటు తనమనేది చేతి పనులు చేసే కూలీ మీద ఆధారపడటమే గాని మేధాసంపత్తిపై కాదని కూడా చెప్పింది. అలాంటి ప్రమాణం వల్ల, ఏ సమాజంలోనైనా, ప్రజల జీవన విధానంలో, వారి మేధా సంపత్తిని చేతి పనిద్వారా లేక భౌతిక పని ద్వారా చూపిస్తారు కనుక ఆ ప్రజలందరు కూడా వెనుకబడిన వారే అవుతారు. దాని ఆధారంగా మేధా సంపత్తితో చేసే పని కంటే చేతిపనులతో చేసే పనిని హీనమని చెప్పగలమా? చేతిపనులు చేసే వారికి మెదడుతో పని లేదని ఎక్కడున్నా దానికి రుజువున్నదా? అట్లావున్నట్లయితే చేతిపనులు చేసే కూలీ వారు మేధా సంపత్తితో కూలీ పనిచేసే వారని విభజించవచ్చు.

ఇలాంటి ఒక దాని కొకటి విడదీయ లేని వాటిని విభజించటమనేది అంచెలంచెల విధానంలో అధికారికంగా విధించటం కాదా?

అందుకని విద్య మరియు కులం ప్రమాణాలపై వెనుకబాటు తనానికి హద్దులు పెట్టి అనుసరించటం అనేది స్పష్టంగా నిరాధారమైనదని, లోపభూయిష్టమైనదని చెప్పవచ్చు.

**సి) జ్ఞాన పరంపర మరియు వెనుక బాటు తనం.**

సంప్రదాయ సమాజంలో లోకవిద్య (సమాజంలో జ్ఞానం) అనేది అన్ని కార్యకలాపాలకు మూలాధారమైనది. ఈ కులాల/ వృత్తుల పరంపరలు, సమాజానికి అవసరమైన వృత్తులు వాటికి మూలాధారమైన జ్ఞానం ఆధారంగా కులాలు/ తెగల పరంపరలు ఉద్భవించాయి.

జ్ఞాన ఆధారమైన వెనుకబాటు తనం వున్నట్లు ఏ విధమైన గట్టి ఆధారాలు కనుపించటం లేదు. వేరువేరు కులాల గ్రూపుల మధ్య జ్ఞాన సంబంధమైన పరంపరలు వున్నట్లు రుజువు చేసే ఆధారాలు లేవు.

(...భారత సమాజం సమతుల్యానికి, సంప్రదాయకంగా, సమాజంలోని అన్ని వర్గాలనుంచి వ్యక్తులు అనుకూలమైన విద్యను పొందటమేగాక, సామాజిక, సాంస్కృతిక కళలలో కూడా అవసరాన్ని బట్టి బాహాటంగా, తగిన విధంగా తమ పరిసరాలలో, గౌరవంగా అవసరాన్ని బట్టి విస్తారంగా పాల్గొనేవారు) లోక విద్యాధర సమాజంలో వున్న భాగాలన్నిటికి తప్పనిసరిగా ఒకే గౌరవం లభించినట్లయితే, సమాజం చూపించిన యీ సమానత్వం అన్ని కులాల సంఘాలకు చేరి ఆ భాగాలన్నీ పెరిగి అభివృద్ధి చెంది స్థిరంగా వుండేవి. అలాంటప్పుడు తారతమ్యాలకు పరంపరలకు తావేలేదు.

వృత్తి, ద్వారా వచ్చిన కుల సంఘాల గుర్తింపులు పెరిగేవి కావు, బలహీనతలు, తగాదాలు, అసహనాలనేవి వచ్చేవి కావు, దళితులలో తప్ప ఆంగ్లేయులకు ముందు కులాల మధ్య కొట్లాటలు గాని తగాదాలు గాని వున్నట్లు ఆధారాలు లేవు. ఈ కులాలు / వర్గాల మధ్య వైరుధ్యాన్ని సంవత్సరాల కొలది ప్రచారం చేసి పాలక వర్గాలు తమ రాజకీయ, ఆర్థిక మనుగడ కొరకు ప్రజలను అణచి వేశారు? అందువల్ల కులం వెనుకబడినతనాన్ని నిర్వచించటానికి ప్రమాణం అవుతుందా?

విద్యలో వెనుకబడిన తనాన్ని తెలుసుకోటానికి బ్రిటిష్ విద్యా విధానం ప్రవేశ పెట్టక ముందు వున్న నిరక్షరాస్యత, అజ్ఞానం ఎంత విస్తారంగా వున్నదో పరీక్షిద్దాం. (బ్రిటిష్ విద్యావిధానం 1840లో విస్తారంగా చాలా ప్రదేశాలలో ప్రవేశపెట్టారు) బ్రిటిష్ పాలనకు ముందు 18వ శతాబ్దం మరియు 19వ శతాబ్దం మొదటిలో పాఠశాల విద్య భారత దేశంలో విస్తారంగా ఉండి బాల బాలికలు అన్ని కులాలు తెగలు కలిసి ఉండటమే గాక సంఘంలోని ప్రజలే దానిని పోషించటం వలన స్థిరంగా ఉండేది అందువల్ల భారతదేశ ప్రజలు విద్యలో వెనుకబడ్డారని బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన విద్యావిధానం తరువాత విద్యావంతులయ్యారని అనుకోవటం శుద్ధ తప్పు అవుతుంది. (అప్పటి విద్యకు కొంత విలువను చేర్చిందనటానికి వ్యతిరేకము కాదు కాని 19 శతాబ్దంలో యూరపులో పారిశ్రామిక విప్లవానికి అవసరమైన ఇంధనంగా బ్రిటిష్ వారు ప్రవేశపెట్టిన విద్య పనిచేసి వారి దోపిడీని నిర్వహించుకొని స్థిరీకరించుకొనే మానవ శక్తిగా పనిచేసింది) బ్రిటిష్ విద్యనభ్యసించిన వారికి ప్రాముఖ్యం యివ్వటం వలన, ఆ విద్యకు ఆదరణ పెరిగి ఉత్పత్తి కార్యక్రమాలలో జ్ఞాన ఆధార పరంపరలు మొదలైనవి. శాస్త్రీయ విజ్ఞాన వ్యవస్థ మీద ఆధారపడి ప్రారంభమవుతున్న పాశ్చాత్య జ్ఞాన వ్యవస్థ లోకవిద్యను వెనుకకు నెట్టింది. త్వరిత గతిన లోక విద్య మీదనే ఆధారపడి జీవించే వారిని "నిరక్షరాస్యుల" ని వెనుకబడిన వారని దృఢ నమ్మకం ఏర్పడేటట్లు చేసింది. ఈ విధంగా లోకవిద్య (సామాజిక జ్ఞానం)కు అన్యాయం చేయటమే సంప్రదాయ సమాజం విద్యలో వెనుకబడిందనడానికి మూలకారణమని గ్రహించాలి. బ్రిటీష్ విద్యను సులభంగా నేర్చుకోగలిగిన ఉన్నత కులాల (ద్విజులు) వారు కొత్త విధానంలో సత్ఫలితాలు పొందారు. లోక విద్య పైనే ఆధారపడిన శూద్రులు విద్యాపరంగా వెనుకబడ్డారు. ప్రజల నెత్తిన మోపబడ్డ యీ జ్ఞాన పరంపరతో, లోకవిద్య ఆధారమైన వృత్తులు చేసుకొనే వారిని వెనుకబాటు తనంలో వున్న వారని నిర్వచించి వారిని ఆ బంధాలనుంచి విముక్తి చేస్తున్నట్లు సృష్టించి, కూలి వారుగా మార్చి పారిశ్రామిక ధనిక వర్గాన్ని పెంచటానికి వారిని ఇంధనంగా వాడుకొన్నారు. అణచివేయబడిన భారత ప్రజలు తమలో తాము విద్యలో వెనుకబడిన వారుగా భావిస్తారని వారి మనస్సులలో దృఢంగా వున్నదని మెకాలే పొందుపరచాడు. వెనుకబాటుతనానికి విద్యను ప్రమాణంగా అన్ని కమిటీలు ఉపయోగించటం ఈ భావన యిప్పటికీ అందరి మనసులలో ఉండటమే.

**డి) విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ ఆర్థిక స్వాతంత్ర్యానికి దారి :**

బ్రిటిష్ వారు ప్రవేశ పెట్టిన విద్యావిధానంలో ఎవరికైతే అవకాశాలు దొరకలేదో, నేలనే ఆధారంగా చేసుకొని బ్రతికే కులాల వారికి సామాజికంగా, మరియు విద్యలో వెనుకబాటు తనం అనే ప్రమాణాలు ఆ కులాల సభ్యులకు విద్యా సంస్థలలో చదువుకోటానికి ఎంతమందికి అవకాశాలు యివ్వాలో తెలుసుకోటానికి ఉపయోగపడింది. ఈ రిజర్వేషన్ విధానం దళితులకు, ఆదివాసులకు రాజ్యాంగ హక్కుగా యివ్వనైనది. 1991 తరువాత మిగతా వెనుకబడిన తరగతులకు విస్తరించనైనది, (ఈ మధ్య జనాభా లెక్కలలో కులాలను చేర్చటం వలన ఏ కులానికి ఎంత రిజర్వేషన్; విద్యలో మరియు ఉద్యోగాలలో యివ్వాలనేది నిర్ణయించడానికి ఉపయోగపడుతుండ వచ్చును) అలాంటి విధానం చాలా మంది యువకులలో ఉత్సాహాన్ని కలిగించింది. ఆవిధంగా నమోదు చేయించుకొని ఆధునిక విభాగంలో వృత్తులు పొంది ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచుకొని ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందటానికి యీ కులాలకు అవకాశం కలుగుతుంది. ప్రపంచీకరణ విధానంలో సంప్రదాయ విధానంగా జీవించేవారు చాలా అస్థిరతకు లోనవటం అధికంగా చూస్తున్నాం, ఇది ముఖ్యంగా ఆధునిక ఆర్థిక విధానం, వ్యాపారం, వర్తకం వారి జీవనోపాధికి వ్యతిరేకంగా పని చేస్తున్నాయి.

**ఇ) ఆర్థిక స్వాతంత్ర్యానికి లోకవిద్యను తిరిగి హక్కుగా తేవటమే మార్గం :**

విద్య మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్ పెట్టటం వలన చాలామందిలో కొద్దిభాగం (ఆధునిక జ్ఞానం ఆధారపడిన విద్య మరియు సామర్థ్యంలో పొందినవారు) దళితులు, ఆదివాసులు మరియు ఇతర వెనుకబడిన వర్గాలవారు బాగుపడ్డారు, కాని లోకవిద్య మీద ఆధారపడి వృత్తులు చేసి జీవనాధారంగా వున్న పల్లెటూరి జనం చాలామంది బీదరికంలోకి నెట్టబడ్డారు. లోకవిద్యలో అంతర్గతంగా వెనుకబాటు తనమనేది లేదు. కాని లోక విద్యతో జీవించే వారంతా వెనుకబడిన వారని గుర్తించటం వలన ఆత్మ గౌరవం పోవటమేగాక లోకవిద్య మీద ఆధారపడిన కులాలకు, తెగలకు మధ్య అఘాధం కూడా చోటు చేసుకొన్నది. కాబట్టే వెనుకబడిన తరగతులు తమ పోరాటంలో కోరవలసినవి :

(1) లోక విద్యను తిరిగి చట్టబద్ధం చేయటం.
(2) లోక విద్య మీద ఆధారపడి బతకడం ప్రాథమిక హక్కుగా గుర్తించటం.
(3) లోక విద్య మీద ఆధారపడి వృత్తులు, జీవనాధారాలుగా వున్న వారు వెనుకబడిన వారు కాదని గుర్తించాలి.
(4) ఆధునిక విభాగంలో వున్న సేవలకు, ఉత్పత్తులకు సమాన మైనవిగా వస్తువులు ఉత్పత్తి చేసిన కులాలకు తెగలకు జీతాలు మరియు ధరలు ఆధునిక విభాగంలో మాదిరిగానే యివ్వాలి.

ఇది చాలామందికి ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యాన్ని యిచ్చి వారి లోకవిద్య మీద వృత్తి చేసికొని జీవనం గడపటమేగాక ఆధునిక విభాగంలోకి మారే స్వతంత్ర్యము రాజ్యాంగం ద్వారా లభించిన విద్య మరియు ఉద్యోగ రిజర్వేషన్ ద్వారా పొందవచ్చును.

**ముగింపు :**

వెనుకబడిన వర్గాల పోరాట మొదటి ఘట్టంలో బ్రాహ్మణులు కాని ఉన్నత కులాలు మేము వెనుకబడిన వారం కాదు అని నిరూపించటానికి ప్రయత్నం చేశాయి. 20 సంవత్సరాల క్రితం వంశపారంపర్యంగా చరిత్ర కారులమనే గొప్పవంశానికి చెందిన వారమని నిరూపించుకున్నవారు 1930 వ సంవత్సరం చివరలో వెనుకబడ్డ వర్గానికి చెందిన వారమని అనుకూల అవకాశాలు పెద్ద ఎత్తున పొందటానికి కృషి చేశారు. ఆధునిక విభాగంలో వెనుకబాటు తనం రిజర్వేషన్ ద్వారా మంచి ఉద్యోగాలు పొందటానికి మాత్రమే ఆ పద్ధతి అవలంభించారు. వారనుకొన్న సమానత్వం, ఆత్మగౌరవం లోకవిద్యలో పరంపర (అంచెలంచెల) విధానం లేదనే వారి నమ్మకాలలోనే తేటతెల్లం అవుతుంది. వారిలో వున్న సామర్థ్యం మరియు తర్ఫీదులు మాత్రమే సమాజం మేలుకు తోడ్పడతాయి. బ్రిటీషువారు నిర్మించిన అసమానత సమాజములో లోకవిద్యకు లోకవిద్యాధర సమాజానికి వ్యతిరేకమైన వ్యాపారాలను స్థాపించటం వలన ఆ వృత్తులు చేసే వారందరు అయోమయంలోపడి ఏమి చేయలేని స్థితిలో ఆధునిక విభాగంలో అనుకూల అవకాశాలు వస్తాయనే ఆశతో వెనుకబడిన వర్గాలలో చేరారు. ప్రస్తుత పరిస్థితి అయితే కులాలు / తెగల మధ్యలోనే అత్యధిక పోటీ తత్వంతో మేము వెనుకబడిన వారం అంటే మేము యింకా వెనుకబడిన వారం కావున మాకు ఆధునిక విభాగంలో జనాభాకు తగ్గట్టు రిజర్వేషన్ యివ్వాలని కోరుతున్నారు.

ఈ చిక్కులన్నిటికిని అధిగామించాలంటే లోకవిద్యపై ఆధారపడి వృత్తులు చేసుకొనే పోరాటం రావాలి దానితో అందరికి మరల అవకాశాలు దొరకటమేగాక, ఉత్పత్తి విధానంలో అర్థవంతమైన పాత్రపోషించి చాలా హుందాతనమైన గౌరవ ప్రథమైన జీవితాన్ని గడిపే మార్గం ఏర్పడుతుంది.

డా॥ బి. కృష్ణరాజులు

ఆధారం : 1. టి.బి. మెకాలే 2. ధర్మపాల్ 3. యం.యన్. శ్రీనివాస్ 4. ఇ.ఎఫ్. ఇర్షిక్ 5. ఉమా రామస్వామి గార్ల పరిశోధనల ఆధారంగా

జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.

## ہندوستان کی عوام اور اسکی غربت – حصہ ۲

غریبی کوئی ہمیشہ سے رہی ہے یہ بات نہیں ہے۔ غریبی تو انسانی سماج کا نظام اور اسکے بندوبست پیدا کرتے ہیں. یہ ایک ترکیب کے متابیک پیدا کی جاتی ہے.ان بندوبستوں کو عوام کی ضروورتوں کے متابیک انجام دینے پر غریبی سے نپٹا جا سکتا ہے. آمدنی مے تھوڑا بہت فرک تو ہو سکتا ہے، لیکن غریبی تو طبی آتی ہے جب زیادہ سے زیادہ اور کم سے کم آمدنی مے بہت زیادہ فرک بنا دیا جاتا ہے. بہت زیادہ آمدنی والوں کی گنتی ہوتی تو بہت کم ہے مگر ایسے لوگ سماج کے ہر نظام اور بندوبست پر اپنے پیسوں کی تاقت سے کبزہ کر لیتے ہیں، انجام یہ کی غربت بڑتی ہی چلی جاتی ہے.

### کیا غریبی کی وجہ کامچوری ہے ؟

کیا غریب لوگ علم حاصل کرنے اور عزت سے روٹی روزی کمانے کے لیے جدوجہد نہیں کرنا چاہتے؟ کیا ایسے لوگ سست (کاہل) ہیں؟ ایسے لوگ کاہل و کامچور ہیں اسلیے غریب ہیں ایسے الزامات لگانا شاید ٹھیک نہ ہو. کیونکہ کوئی جانبوجھکر اپنے پیروں پے کلہاڑی تو نہیں مارتا ! کسان اسلیے خودکشی نہیں کرتا کیونکہ وہ کامچور ہے، بلکی ان حالتوں میں ایسا کرتا ہے جب اسکے خریدے ہوئے بیجان بیج کھیتی کو برباد کرتے ہیں یا فر فصل کو لگاتار لاگت سے کم دھام ملنے پر وہ قرضہ میں ڈوب جاتا ہے. بنکر کی حالت بھی کسان سے الگ نہیں ہے. یوں کہیے کی ہر کاریگری میں آج یہ حال ہے کی روز کے بارہ گھنٹہ کام کرنے کے باوجود مہینے بھر کی آمدنی ۲۰۰۰روپیے سے جیادہ بہت مشکل سے ہوتی ہے. دیش کے ہر حصہ میں کم، زیادہ یہی حال ہے. کسان یا کاریگر ہی نہیں، ہر چھوٹے دکانداروں کا بھی یہی حال ہے. حقیقی طور پر آج جو غریب ہیں وے مزدور ،کسان ،کاریگر ،آدیواسی اور چھوٹے دکاندار ہی ہیں اور یہ سب ملاکر دیش کی ۸۰ فی صد آبادی ہے. یہ سب کے

سب تو کامچور نہیں. انہیے غربت میں رہنے کا شوک نہیں. اسلیے کامچوری کا انپے الزام لگتا نہیں.

### کیا یہ الھڈ ہیں اسلیے غریب ہیں ؟

کسان ، کاریگر اور آدیواسی سماجوں پر نہ صرف اقتصادی غریبی ہی لادی گئی بلکی علم کی غریبی بھی زبردستی لاد دی گئیں. ان سماجوں کے پاس اپنا اپنا علم تھا اور انہونے بکایدہ اسمے جانکاری حاصل کی تھی. جیسے کہ ،

کسان کو کسانی کا علم بونے میں کثرت کا ، زمین کا ،موسم کا، بیجوں کا، حفاظت اور نہ جانے کتنے جیون اور زمین کی اندرونی صورتحال کا علم حاصل کرنا ہوتا ہے، اسے سیکھنے میں سالوں- سال لگ جاتے ہیں. کاریگر بھی سالوں – سال کی شاگردگی اور محنت وہ عمل کے بعد ہی اپنی کلا میں ماہر ہو پاتا ہے. اپنی اپنی علم کو حاصل کرنے دوران وہ نہ صرف کدرتی پدارتھ سامگری کے گنوں کو سمجھتا ہے ، بلکی انسانی رشتے بنانے اور سمبھالنے کا ہنر بھی سیکھ لیتا ہے. آدیواسی جنگلوں کے کن کن کی خوبی کو واقفیت کے لیے پوری زندگی لگا دیتا ہے. لیکن پھر بھی انہیے بے-علم قرار دیا گیا ہے کیونکہ یہ اپنی اپنی دانشمندی کسی سکول یا کالج سے نہیں سیکھتے آے ہیں. انکے گیان کو گیان نہیں مانتے کیونکی یہ سکول اور کالجوں میں اپنے طریکوں سے حاصل نہیں ہوا ہے. صرف اتنا ہی نہیں، انکے علم کو ناجائز(غیر درُست) بھی قرار دیا گیا. اسکے ساتھ ساتھ جس علم کے نظام کو وجود میں لیا گیا اسمے ان تبکوں کے لیے کوئی جگہ نہ تھی. اس طرح سے یہ تبکا دونو طرف سے پیچھے رہگیے اور دیش کی ترقی میں جٹ نہ سکے، اسلیے اس تبکے کی غربت بڑتی ہی چلی گئی .

### استحصال بنام انکشاف

آزادی ملنے کے باد انگریزوں کے وجود میں لیے گئے ہر نظام کو نہ صرف برقرار رکھا گیا انکو اور مضبوط کیا گیا، یہ جانتے ہوے کہ انکا مکسد صرف عوام کا اِستِحصال کرنا تھا. یہ نیت کی بات ہے اور یہ صاف ظاہر ہے کہ ہندوستان کے حکمرانو میں عوام کی بھلائی کا کوئی اِرادہ نہ تھا. اسلیے آبادی کے ایک بہت چھوٹے حصّے کے انکشاف کے لیے آبادی کے ایک بہت بڑے حصّے کا استحصال کیا گیا اور آج بھی کیا جا رہا ہے. اس شرمندگی پے نکاب ڈالنے کے لیے کیی طرح کی یوجنائیں وجود میں لایی گیئں جنسے گریبی تو نہ کم ہوئی پر گریب کی توہین ضرور ہوئی ہے. سیدھی سی بات یہ ہے کہ جب تک ہنر کے متابیک کام کرنے کا موکا نہ ملیگا اور محنت کا سہی محنتانہ نہ ملیگا تب تک مفلسی پھیلی رہیگی.




నందివనపర్తిలో 3వ ప్రచురణ ఆవిష్కరణ




జ్ఞానం మానవుడు సంపూర్ణ మానవుడవటానికి దోహదపడాలి.

అన్ని రకాల విద్యలు, వృత్తులు సమానమే

జ్ఞానం ఏ ఒక్కరి సొత్తు కాదు. ఇతరులను దోచుకోవటానికి పనికొచ్చేది జ్ఞానం కాదు.

జ్ఞానం సమాజంలోనుంచే ఉద్భవిస్తుంది.

విద్య అంటే సమాజంలో అసమానతలను తొలగించేది.

వ్యక్తిత్వ వికాసానికి సమాజంలో అందరికి ఉపయోగపడేది జ్ఞానం.

జ్ఞానం లాభాలకోసం కాదు.

జ్ఞానం లాభాపేక్ష కోసం పరిశ్రమ కారాదు

**"లోకవిద్య ప్రపంచం" చదవండి, చదివించండి, చందాదారులగా చేరండి**

దీనిలోని వ్యాసాలు యథాతథంగా ఎవరైనా, ఎక్కడైనా ప్రచురించటానికి హక్కులు అందరివి.

వ్యాసాలు, ఉద్యమ వార్తలు పంపించవలసిన చిరునామా :
Loka Vidya Prapancham
D.No. 10-100, New Gaddiannaram, Hyderabad - 500 060. Ph : 040-24152155
e-mail : tnrkoundinyasa@yahoo.com

**BOOK - POST PRINTED MATTER**
**MARCH 2012**

**To**

______________________

______________________

______________________

______________________

**Printed, Edited & Published by T. Narayana Rao B.Com., LL.B. D.No. 10-100, New Gaddiannaram, Hyderabad - 500 060.**